

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 124 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేత
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలి
- సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



**ఢిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం) పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.



## డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!

- తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు
- మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు
- తన పర్యటనల రిత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి
- తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు




## పాక్ వంకర బుద్ధి.. ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

- సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం
- భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిళ్ల నుంచి ఒకేతరహా ప్రచారం



## ఆశ లేకపోతే.. జీవితమే లేదు

- సీఎం పోస్టుపై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు
- సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దే
- హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తాం

# పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు ఏ లింగమో?



- పాలమూరు ఎత్తిపోతలను పడావుబెట్టి..
- రైతుల నోట్లో మట్టి కొడుతున్నది రేవంత్ రెడ్డినే
- బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు పెడుతోంది కేటీఆర్
- బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన వేధింపులకు గురి చేస్తుంది
- మండల, గ్రామస్థాయి నాయకులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు

**హైదరాబాద్**

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలను పడావుబెట్టి.. ఉమ్మడి పాలమూరు జిల్లాను ఎండబెడుతున్నది.. రైతుల నోట్లో మట్టి కొడుతున్నది సీఎం రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. జడ్చర్లలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ఈ 21 నెలలో ఎక్కడ మాట్లాడిన నేను పాలమూరు బిడ్డను.. వెనుకబడ్డ ప్రాంతమైన నల్లమల నుంచి వచ్చిన బిడ్డను.. ఆకలి విలువ తెలిసిన వాన్ని.. రైతు గురించి తెలిసిన వాడిని.. రైతు కుటుంబంలో వచ్చిన వాడిని అని ప్రతి వేదికపైన చెప్పారు. - మిగతా3లో



## ఇదే రిపీట్ అయితే మళ్లీ పరీక్ష

- గ్రూప్-1పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు
- గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను రద్దు
- మెయిన్స్ పరీక్షల రీవాల్యూయేషన్‌కు ఆదేశం
- ఒకవేళ రీవాల్యూయేషన్ సాధ్యం కాకపోతే పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని స్పష్టం
- అవకతవకలకు తావు లేకుండా వాల్యుయేషన్ చేయాలి
- ఆ తర్వాతే 563 మందిని ఎంపిక చేసి పోస్టింగులు ఇవ్వాలి.



## నేపాల్‌లో సైనిక పాలన?


- యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా
- సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
- ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం



**దేవిశెట్టి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్09 (సూర్యరేఖ)**తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్,గణేష్ నగర్ లోని వారి స్వగృహంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29న పరమపదించారని,అలాగే జనవరి 17న తమ మాతృమూర్తి దేవిశెట్టి రాజమణి పరమ పదించారని తెలిపారు. ఈ విధంగా ఒకే ఏడాదిలో తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని,వారి మరణం తమకు తీరని లోటని,వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు,నవీన్ కుమార్,తోట అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ పిఆర్ మాజీ డైరెక్టర్ బి.రాజమౌళి ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్,పలువురు బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళికి ఘనంగా నివాళులు అర్పించారు.



## హిమాచల్‌లో వరదలు.. రూ.1500 కోట్ల తక్షణ సాయం

- రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే
- మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం
- ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

# అందరికీ ఆదర్శంగా సీఎం రేవంత్ రెడ్డి



- సీఎం ఇల్లు అయితేనేం.. కూల్చేయాల్సిందే..!
- అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు.
- నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ..
- తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు

**హైదరాబాద్**

అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ.. తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలోని మొత్తం 43 ఇళ్లను పాక్షికంగా కూల్చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే సీఎం ఆదేశాలతో.. కొండారెడ్డిపల్లిలో రెండు రోజుల క్రితం - మిగతా3లో

# అతివా..ఆరోగ్యమస్తు

**మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా కార్యక్రమాలు..**
**ఈ నెల17 నుండి అక్టోబర్ రెండు వరకు 'స్వాస్ నారీ','సశక్త్ పరివార్ అభియాన్..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** ఇంటింటా నారీమణులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.మగువలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సిద్ధమైంది.ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు అన్ని చోట్లా శిబిరాలు నిర్వహించేందుకు 'స్వాస్ నారీ','సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాలు జరగనున్నాయి.మంగళవారం శివరాంపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు,జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్18 నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు ప్రతిరోజు 10 ఆరోగ్య క్యాంపులు స్పెషలిస్టు వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.04 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,04 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు 01 సామాజిక ఆరోగ్య కేంద్రం,01 ప్రైవేటు ఆసుపత్రిలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందని సూచించారు. ముఖ్యంగా మహిళ ఆరోగ్య సంరక్షణకు స్క్రీనింగ్ ప్రక్రియ,మాతృ మరియు శిశు సంరక్షణ స్క్రీనింగ్ మహిళలకు యుక్తవయసు బాలికలకు రుతుసంబంధ సమస్యలు పోషకాహారం పై అవగాహన, టీబీ స్క్రీనింగ్ చికిత్స ద్వారా టీబి ముక్త అభియాన్ కార్యక్రమం ఇతర స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్యాంపులలో స్పెషలిస్ట్ వైద్యులచే స్క్రీనింగ్ పరీక్షలు చేస్తామన్నారు.ఈ క్యాంపులలో రక్తదాన శిబిరాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,నగరాలు,గ్రామాలలోని యువజన సంఘాలు,స్వయం సహాయక మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖుల సమన్వయంతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సూచించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ,డాక్టర్ గీత,డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ నాగేంద్రబాబు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్,డాక్టర్ రాకేష్,డెమో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం.. జలేశ్వరం!

**జిల్లాలో అడుగిడిన కాళేశ్వరం నీళ్లు**

**ఆలస్యంగానైనా నందిమేడారం, గాయత్రి పంపులను ఆన్ చేసిన అధికారులు**

**కాళేశ్వరం కాదు..కూలేశ్వరమంటూ చేసిన తప్పుడు ప్రచారానికి తెర**

**పంట చేతికి వచ్చేంత వరకు నీళ్లివ్వకుంటే ఆందోళన తప్పదన్న బీఆర్ఎస్**



**సూర్యాపేట :** కాళేశ్వరంలో కొద్దిమేర కుంగిన రెండు పిల్లర్లను సాకుగా చూపుతూ కాళేశ్వరం కూలిపోయింది.. కాళేశ్వరం కాదు..కూలేశ్వరమంటూ చేసిన తప్పుడు ప్రచారానికి తెరపడింది. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ఆసియాఖండంలోనే అతిపెద్ద పంపు హౌజ్‌లైన నందిమేడారం, గాయత్రి పంపులను ప్రభుత్వం ఆన్ చేయడంతో సోమవారం జిల్లాలోకి కాళేశ్వరం జలాలు ప్రవేశించాయి. అయితే ఆ నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు కాదని చెబుతున్న నేతలకు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. పోనీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ నీళ్లు ఎందుకు రాలేదో చెప్పరు.. చెప్పలేరు. కాగా పంటలు చేతికి వచ్చేంత వరకు నీళ్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ భరతం పడతామంటూ బీఆర్ఎస్ హెచ్చరిస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క చోట నిర్మించిన ప్రాజెక్టు కాదు అనేక బ్యారేజీలు, బాహుబలి మోటార్లు, కిలోమీటర్ల మేర టన్నెళ్ల సమూహం ప్రాజెక్టు స్వరూపం పరిశీలిస్తే గోదావరి, ప్రాణహిత నదుల కలయిక అనంతరం సుమారు 30 కిలోమీటర్ల దూరంలో మేడిగడ్డ వద్ద నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మొదటిది. అక్కడి నుంచి అన్నారం, సుందిళ్ల తదనంతరం శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజ్, అక్కడి నుంచి నంది మేడారం రిజర్వాయర్ మీదుగా మిడ్‌మానేరుకు గోదావరి జలాలు చేరుకుంటాయి. తరువాత గ్రావిటీ ద్వారా కాకతీయ మెయిన్ కెనాల్ నుంచి లోయర్ మిడ్ మానేరుకు చేరుకొని నేరుగా బయ్యన్నవాగు ద్వారా సూర్యాపేట జిల్లాలోకి నీళ్లు ప్రవేశిస్తాయి. మొత్తం అన్ని బ్యారేజీలకు కలిపి 227 పిల్లర్లు ఉండగా కేవలం మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను సాకుగా చూపి కాళేశ్వరం కూలిపోయిందంటూ సీఎంతో పాటు మంత్రులు, కాంగ్రెస్ నేతలు చేసిన తప్పుడు ప్రచారం పటాపంచలైంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎడారిగా ఉన్న సూర్యాపేట జిల్లాలోని దాదాపు 2.60 లక్షల ఎకరాలు (గోదావరి ఆయకట్టు కింద)కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తరువాత 2018 నుంచి 1.25లక్షల ఎకరాలు తుంగతుర్తి నియోజకవర్గంలో, సూర్యాపేట, కోదాడలో కలిసి మరో 1.35 లక్షల ఎకరాలు జిల్లాలో మొత్తంగా 2.60 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో మాత్రం గోదావరి ఆయకట్టు ఏనాడూ 50వేలకు మించి సాగు కాలేదు.

**జిల్లాకు చేరుకున్నవి కాళేశ్వరం జలాలే..**

కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు నీళ్ల కోసం ఆందోళనలకు దిగుతారనుకున్న ప్రతీసారి మోటార్లు ఆన్ చేస్తోంది. గతేడాది కూడా అదే మాదిరి ఆన్ చేయగా ఇటీవల పదిహేను రోజుల క్రితం కాళేశ్వరం ప్రాజెక్టులోని ఆసియాలోనే అతిపెద్ద పంపులైన నందిమేడారం, గాయత్రి పంపులను ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మిడ్‌మానేరుకు చేరుకున్న నీళ్లు లోయర్ మానేరు ద్వారా బయ్యన్న వాగుకు చేరుకుని, అక్కడి నుంచి జిల్లాలోకి ప్రవేశించాయి. అయితే మంత్రులు, నాయకులు ఎస్ఆర్ఎస్పీ నుంచి జలాలు వస్తున్నాయంటూ బుకాయిస్తున్నారు.

మరి ఉమ్మడి రాష్ట్రంలో కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది కదా.. నాడు ఎందుకు నీళ్లు ఇవ్వలేదంటే మాట మారుస్తున్నారే తప్ప ఏ ఒక్కరు సమాధానం చెప్పడం లేదు. అంతే కాకుండా ఈ వానాకాలం వర్షాలు ఆలస్యంగా కురవడంతో ఇటీవలే నాట్లు పూర్తయ్యాయి. పంట చేతికి వచ్చేంత వరకు మోటార్లు ఆన్ చేసి చెరువులు నింపుతూ నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ పంటలను ఎండబెట్టాలని చూస్తే రైతులకు మద్దతుగా తాము కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించి అవసరమైతే పంపులను తామే ఆన్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**వెలిశాల వద్ద జిల్లాలోకి ప్రవేశించిన గోదావరి జలాలు..**

జనగామ జిల్లా కొడకండ్ల మండలం బయ్యన్నవాగు రిజర్వాయర్ ఫేజ్ 2 ,నుంచి గోదావరి జలాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వానాకాలం 94 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. దిగువ నుంచి ఎగువకు నీరు విడుదల చేయడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 650 పై చిలుకు చెరువులు ,కుంటలతో పంటపొలాలు సస్యశ్యామలం కానున్నాయన్నారు. కాగా జిల్లాలోని ఎస్సారెస్పీ కాల్వలున్న తుంగతుర్తి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, సూర్యాపేట, చివ్వెంల ,కోదాడ మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి వానాకాలం పంట చేతికి అందనుందని పేర్కొనారు.

# వారిద్దరిని మిస్ అవ్వడం లేదు..అన్నింటికీ మేము రెడీ: పాక్ కెప్టెన్

ఆసియాకప్-2025కు రంగం సిద్ధమైంది. అబుదాబి వేదికగా మరి కొన్ని గంటల్లో అఫ్గానిస్తాన్-యూఏఈ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ ఖండాంతర టోర్నమెంట్ ఆరంభానికి ముందు మొత్తం 8 జట్ల కెప్టెన్‌లు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ జట్టులో లేకపోవడం తమకు ఎటువంటి నష్టం కలిగించదు సల్మాన్ చెప్పుకొచ్చాడు. కాగా గత కొంత కాలంగా బాబర్, రిజ్వాన్ పేలవ ప్రదర్శన కనబరుస్తుండడంతో ఆసియాకప్‌కు సెలక్టర్లు చేయలేదు. సెలక్టర్ల నిర్ణయాన్ని చాలా మంది తప్పు బట్టారు. కాగా ఇటీవల కాలంలో పాక్ ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లు లేకుండా ఓ మల్టీనేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటుండడం ఇదే తొలిసారి "ప్రస్తుతం మా జట్టు చాలా బాగుంది. గత నాలుగు సిరీస్‌లలో మేము మూడింట మేము విజయం సాధించాము. అన్ని విభాగాల్లోనూ మేము మెరుగ్గా రాణిస్తున్నాము. ఏదేమైనప్పటికి ఆసియాకప్ మాకు ఒక కఠిన సవాల్ వంటిది. ఎందుకంటే మా జట్టులో చాలా మంది ఆటగాళ్లు తొలిసారి ఒక ప్రధాన టోర్నమెంట్‌లో ఆడనున్నారు ఈ సవాల్‌ను ఎదుర్కొనేందుకు మేము సిద్దంగా ఉన్నాము. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు ఫేవరేట్ కాదు. తమదైన రోజున ప్రతీ జట్టు అద్బుతాలు చేస్తోంది. ఒకట్రెండు ఓవర్లలో మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. ఈ టోర్నీకి ముందు ముక్కోణపు సిరీస్‌ను మేము సన్నాహకంగా ఉపయోగించుకున్నాము. సిరీస్‌ను గెలిచినందుకు సంతోషంగా ఉన్నాము" అని సల్మాన్ పేర్కొన్నాడు. కాగా ఈ మల్టీనేషన్ టోర్నమెంట్‌కు ముందు పాక్ జట్టు యూఏఈ, అఫ్గానిస్తాన్‌లతో ట్రైసిరీస్‌లో తలపడింది. ఫైనల్లో అఫ్గానిస్తాన్‌ను చిత్తు చేసి పాక్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే జోరును ఆసియాకప్‌లోనూ కనబరిచాలని మెన్ ఈన్ గ్రీన్ భావిస్తుంది. ఈ ఖండాంత టోర్నీలో పాక్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 12న ఒమన్‌తో తలపడనుంది. అనంతరం సెప్టెంబర్ 14న టీమిండియాతో అమీతుమీ తెల్చుకోనుంది.

**పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్-కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సూఫియాన్ మొకిమ్

## మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్9(సూర్య రేఖ):** హబ్సిగూడ డివిజన్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపు 4 బస్తీలో షేక్ షానూర్ అధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా),డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ,చింతల బాబు,ధర్మరాజు హబ్సిగూడా డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్,అసలం,ఇర్ఫాన్,సాయి కిరణ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు అందించాలి

**జిల్లా పోలీస్ పరిపాలనా అధికారి భాస్కర్**



**మంచిర్యాల,సెప్టెంబర్9(సూర్యరేఖ)** హింసకు గురైన బాధిత కుటుంబాలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ గృహాలు అందించాలని జిల్లా పోలీస్ పరిపాలనా అధికారి భాస్కర్ సూచించారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా పోలీస్ పరిపాలనా అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ప్రవీణ్ సభ్యులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ కూడా పాల్గొన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముఖ్య అంశాలపై చర్చించారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎలా నమోదు చేయాలి,నష్టపరిహారం చర్యలు ఎలా చేపట్టాలనే మార్గదర్శకాలు వివరించారు.సభ్యులు ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం అందించే అనేక పథకాలు గురించి చర్చించారు.ముఖ్యంగా గతంలో హింసకు గురైన కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక,మానసిక సహాయం అందించడం,గృహ నిర్మాణ సహాయం తదితర చర్యలు తక్షణం అందించాల్సిన అవసరాన్ని కమిటీ స్పష్టం చేసింది.ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించిన విధానం ప్రకారం బాధితులకు న్యాయం కల్పించడం,త్వరిత పరిష్కారం చేయడం,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు రాకుండా చర్యలు చేపట్టడం వంటి అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.


## మోడల్ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు..



**మందమర్రి,సెప్టెంబర్09 (సూర్యరేఖ)** తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎంశ్రీ తెలంగాణ మందమర్రి మోడల్ పాఠశాలలో కాళోజి నారాయణ రావుకు111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కాళో జి నారాయణ రావు జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాళోజి గొప్పతనం గురించి విద్యార్థుల ఉపన్యాసం,తెలంగాణ ఔనత్యాన్ని చెప్పే పాటలతో నృత్య ప్రదర్శనలతో అలరించారు.అలాగే తెలంగాణ భాష గొప్పతనం గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సి పాల్ పెద్దన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముష్కిం చెరువును సంరక్షించాలి





**వర్షాకాలంలో విపత్తులు రాకుండా అరికట్టాలి**
**బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముష్కిం చెరువును పునరుద్ధరించాలని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు.మున్సిపల్ పరిధిలో చెరువు పరిసర ప్రాంతాల ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముస్కిం చెరువు తదితర ప్రాంతాలకు స్థానికుల కోరిక మేరకు కార్యక్రమాన్న నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్తులను,నీటి వనరుల సంరక్షణ,ప్రకృతి నుంచి సంభవించే విపత్తుల నుంచి ప్రజలను,ప్రజల ఆస్తి పాస్తులను కాపాడే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం ద్వారా హైడ్రా అనే సంస్థను నెలకొల్పడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఇటీవల కామారెడ్డిలో జరిగిన ప్రకృతి విపత్తును ప్రజలు మరువలేదని,మణికొండ మున్సిపాలిటీలో ఇలాంటి విపత్తు రాకుండా అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. కామారెడ్డిలో వరద నీరు పోవడానికి అవకాశం ఎక్కువగా ఉందన్నారు.కానీ మణికొండ పురపాలక సంఘం పరిధిలో ఉన్న గొలుసు కట్టు చెరువులైన ముష్కిం చెరువు ఖాజాగూడా చెరువు,భగీరథ చెరువు,మణికొండ ఎల్లమ్మ చెరువు,నెక్నాంపూర్ చిన్న చెరువు,పెద్ద చెరువులను వీటితో పాటు బుల్కాపూర్ నాలా పందెంవాగు నాలాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికే బుల్కాపూర్ నాలా పలుచోట్ల అన్యాక్రాంతమైందని,ముష్కిన్ చెరువు పరిసర ప్రాంతాలలో బహుళ అంతస్తు సముదాయాలు వెలుస్తుండడం జొన్నగుట్ట ద్వారా సహజ సిద్ధంగా పారే వర్షపు నీరు,వరద నీరు,ఖాజాగూడా చెరువు నుంచి ముస్కిం చెరువులోకి పారే నీటి కాలువను సహజ సిద్ధంగా పారకుండా కట్టడి చేసి మరి బహుళ అంతస్తు సముదాయాలకు సంబంధించిన మురికి నీటిని బుల్కాపూర్ నాలాలో కలపడమే కాకుండా ముష్కిం చెరువు వైపు మళ్లించడం వంటి చర్యలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.అపర్ణ జినోన్ బిల్డర్ సంస్థ 100 ఫీట్ల రోడ్డు పేరుతో టీజీఐఐసీ హద్దు రాళ్ళను సైతం చెరిపి బఫర్ జోన్ ను మొత్తంగా రోడ్డు పేరు అన్యాక్రాంతం చేసుకున్న విధానం కన్నులకు కట్టినట్టు కనబడినను సదరు అధికారులు స్పందించడం లేదన్నారు.ముష్కిన్ చెరువును కాపాడడంలో హెచ్ఎండీఏ వారు పూర్తిగా విఫలమయ్యారన్నారు.కంచె చేను మేసినట్టుగా చెరువులు కాపాడాల్సిన వారు చెరువులను పరిరక్షించే చర్యలు చేపట్టకుండా చుట్టుపక్కల ఉన్న బిల్డర్లు అందరికీ వారి స్వలాభం కొరకు చెరువులను మురికినీటితో నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు.కావున ప్రభుత్వంలోని పై అధికారులు తక్షణమే స్పందించి బిల్డర్లకు ఎన్ఓసీలిచ్చిన ఇరిగేషన్ అధికారులపై,పర్మిషన్లు ఇచ్చిన హెచ్ఎండిఏ అధికారులపై ఎంక్వైరీలు వేసి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బుల్కాపూర్ నాలా,ఖాజాగూడా నుంచి ముష్కిం చెరువుకు పారే నాలలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల,గోరుకంటి విఠల్ బొడ్డు శ్రీధర్,మొహమ్మద్ ఆరీఫ్,సుమనళిని బాబురావు,మహేందర్,తిరుపతి,దేవి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తాం

**నీట్ పేరెంట్స్ అసోసియేషన్**



**హైదరాబాద్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయంగా పనిచేస్తామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణచారి అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఎల్బీనగర్ శ్రీ రామచంద్ర మిషన్ వెల్నెస్ సెంటర్లో రాష్ట్రస్థాయి నీట్ పేరెంట్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణచారి,ప్రధాన కార్యదర్శిగా పొడిశెట్టి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అంజయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే జాయింట్ సెక్రెటరీలుగా దొడ్డేపల్లిరఘుపతి రాజుగౌడ్,చీఫ్ అడ్వైజర్ గా బీరెల్లి కమలాకర్ రావు,కోశాధికారిగా ఎం.శ్రీధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్..భాస్కర్ రావు కే.రవికుమార్ పి.సుజాత, కార్యవర్గ సభ్యులుగా గడ్డం స్వప్న,పబ్బం మానస,కే నరహరి టి.రత్న ప్రసాద్ నరేందర్ రెడ్డి,లను ఎన్నుకోవడం జరిగింది. సుమారు 1000 మంది వరకు పాల్గొన్న ఈ సమావేశంలో వైద్య విద్యార్థులకు స్థానికత కల్పించే జివో నెంబర్ 33 అమలుపై నీట్ పేరెంట్స్ చేపట్టిన ఉద్యమం సుప్రీంకోర్టు వరకు వెళ్లి నీట్ విద్యార్థుల తరఫున కేసులో ఇంప్లీడ్ అయి సాధించుకున్న విజయాల పట్ల చర్చించడం జరిగింది.ఈ నీట్ పేరెంట్ అసోసియేషన్ ఇలానే ఎక్కడ ఆగకుండా నేటి విద్యార్థులు వైద్యులుగా మారేంతవరకు వారికి తర్వాత కూడా మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ గా మార్పుచెంది మెడికల్ విద్యార్థులకు అండగా ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు.రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన చారి మాట్లాడుతూ...వైద్య విద్యార్థుల స్థానికతకు సంబంధించిన జీవో 33 గత ఏడాది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 86 మంది తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు కోల్పోయారని,గత ఏడాది స్థాని కేతరులు135 మంది విద్యార్థులు కోర్ట్ కు వెళ్లడంతో మధ్యంతర ఉత్తర్వులు ద్వారా వారికి మెడికల్ సిట్లు పొందారు.అలాగే ఈ ఏడాది కూడా మళ్లీ 459 మంది విద్యార్థులు కోర్ట్ కు వెళ్లగా సుప్రీం కోర్ట్ గతవారం తీర్పును వెల్లడించారు. తెలంగాణ మెడికల్ సీట్లలో స్థానికత రావాలంటే కచ్చితంగా వరుసగా 4 సంవత్సరాలు అనగా 9,10 ఇంటర్ రెండు సంవత్సరాలు తప్పనిసరి అని తీర్పును వెళ్ళడించారు.జీవో 33 ఖచ్చితంగా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అంతా కలిసి పలు ఉద్యమాలు చేపట్టి విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ స్థానికత సంబంధించి జీవో 33అమలుపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.అయితే తెలంగాణ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అనేది తెలంగాణ స్థానికత అంశంపై పోరాడమే కాకుండా, భవిష్యత్తులో వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్పందించే విధంగా అసోసియేషన్ ను కొనసాగించాలని నిర్ణయంతో రాష్ట్రస్థాయి నీట్ పేరెంట్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ పొడిశెట్టి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ర్యాగింగ్ లాంటి వివిధ వైద్య విద్యార్థుల సమస్యలపై పోరాటం జరపడంతో పాటు వైద్య విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేస్తామని, మా విద్యార్థుల సమస్యలను ఇటు ఆందోళన కార్యక్రమాల ద్వారా కావచ్చు లేదా వినతి పత్రాలు ద్వారా కావచ్చు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ఉమ్మడి 10 జిల్లాల స్థాయిలో ఇన్చార్జిలను నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీట్ మెంటర్ జైపాల్ లాండే పలువురు నీట్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు నీట్ కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓయుజెఏసి నాయకులు దత్తాత్రి వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మీకు అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అకాడమీ చైర్మన్ రాజుగౌడ్ మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నీట్ పేరెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సాయి రిషి విద్యాలయ మాతృమందిర్ లో పిల్లలకు వైద్య పరీక్షలు




**గోదావరిఖని,సెప్టెంబర్9(సూర్య రేఖ):** గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని సాయి రిషి విద్యాలయ మాతృ మందిర్ పాఠశాలలో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.దాదాపు 200మంది పిల్లలకు టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు.భవిష్యత్ లో ఏదైనా దంత సమస్యలు ఉంటే శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్లో సంప్రదిస్తే చికిత్స అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఏండిఎస్,డాక్టర్ శివకృష్ణ బిడిఎస్,డాక్టర్ శ్రీ చందన బిడిఎస్,పిఆర్ఓ మోహన్,హాస్పిటల్ మేనేజ్మెంట్ ప్రశాంత్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నతో పాటు విద్యార్థులు,టీచర్లు,పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ పోటీల్లో పోటీపడి సత్తా చాటిన చిన్నారులు

**రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు**
**చిచ్చర పిడుగులను అభినందించిన ఎస్సై రాజశేఖర్**



**మందమర్రి,సెప్టెంబర్9(సూర్యరేఖ)** ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన చిన్నారులు పోటీ పడి తమ ప్రతిభతో సత్తాను చాటి పతకాలు సాధించి,మూడవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు ఎంపికైన చిన్నారులను పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ అభినందించారు.సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై రాజశేఖర్ విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి చిన్నారులను అభినందించారు.ఈ నెల 7 వ తేదీన కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్ లో మూడవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు కుంగ్ ఫూ నుంచి ప్రథమ స్థానంలో పట్టణానికి చెందిన విద్యార్థులు అద్విక్,ద్వితీయ స్థానంలో పెండ్యాల శ్రీకృతి,శాన్విత్,తృతీయ స్థానంలో విష్ణువర్ధన్ యశ్వంత్ వర్మలు ఎంపికైనట్లు మాస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల విజయంపై రామాయంపేటలో బీజేపీ సంబరాలు..



**రామాయంపేట,సెప్టెంబర్9(సూర్య రేఖ)** దేశ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఘన విజయం సాధించడంతో రామాయంపేట మండల కేంద్రంలోని సిద్దిపేట చౌరస్తా,వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచాలు పేల్చి,మిఠాయిలు పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..దేశ రాజ్యాంగాన్ని గౌరవించే అనుభవజ్ఞుడైన అభ్యర్థి గెలవడం భారత ప్రజాస్వామ్యానికి గర్వకారణమన్నారు.కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుతంత్రాలు దేశ ప్రజల మన్ననలు పొందలేకపోయాయన్నారు.ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపు ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా,మిత్రపక్షాల సమిష్టి కృషి ఫలితమేనని పేర్కొన్నారు.అలాగే ఈ విజయంతో బీజేపీ ప్రతిష్ట మరింతగా పెరిగిందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ విజయఢంకా ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు వెలుముల సిద్దరాములు,ఓబీసీ కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రశాంత్,పట్టణ ఉపాధ్యక్షులు మర్కి వెంకటేశం,బాసం అనిల్ కుమార్,ఓబీసీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు నాయకులు నితిన్,మెట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మా కాలనీలో సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు

**మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసుల వినతి**




**మందమర్రి,సెప్టెంబర్9(సూర్యరేఖ)** జనావాసాల మధ్య ఇదివరకే జియో టవర్,సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారని,ప్రజా ఆరోగ్యం,రేడియేషన్ ను దృష్టిలో పెట్టుకుని మా ప్రాణహిత కాలనీ(షిర్కే) లో నూతనంగా తవ్వకాలు ప్రారంభించిన ఎయిర్టెల్ సెల్ఫోన్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని పలువురు షిర్కే కాలనీ వాసులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.అనంతరం స్థానిక ప్రాణహిత కాలనీ వాసులు మాట్లాడుతూ..కాలనీలో ప్రస్తుతం ఉన్న జియో టవర్,సోలార్ ప్లాంట్ వెదజల్లుతున్న రేడియేషన్ వల్ల కాలనీవాసులు అనారోగ్యం భారీన పడుతున్నారని,అలాగే వాతావరణం కాలుష్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపి వేయాలని నిలిపివేయాలని,అనుమతులను రద్దు చేయాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..చేపడుతున్న సెల్ టవర్ నవనిర్మాణ పనులను నిలిపివేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు,స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 నుంచి మెగాలోక్ అదాలత్

వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు



**బెల్లంపల్లి,సెప్టెంబర్9(సూర్య రేఖ)** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా,మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.భాస్కర్ వారి ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 10 నుండి 13 తేదీల వరకు బెల్లంపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్న పెట్టి కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర సమస్యలున్న కక్షిదారులు కోర్టు వెంబడి తిరుగుతూ తమ సమయాన్ని వృధా చేసుకోవడం కాకుండా,ముందుగానే తమ కేసులను సిద్ధం చేసుకొని లోక్ అదాలత్ ద్వారా తక్షణ పరిష్కారం పొందేందుకు అవకాశం కల్పించబడుతుందన్నారు.పోలీసుల సూచన ప్రకారం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ న్యాయ హక్కులను రక్షించుకోవాలన్నారు.ప్రజల మద్దతుతో న్యాయ విధానం మరింత సులభతరం చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు.ఇలాగే మరిన్ని వివరాలకు బెల్లంపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబరు 8712656559 సంప్రదించాలన్నారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం ..

దేవిశెట్టి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్,వారి కుటుంబ సభ్యులు తెలిపారు.వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్,గణేష్ నగర్ లోని వారి స్వగృహంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29న పరమపదించారని,అలాగే జనవరి 17న తమ మాతృమూర్తి దేవిశెట్టి రాజమణి పరమ పదించారని తెలిపారు.ఈ విధంగా ఒకే ఏడాదిలో తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని,వారి మరణం తమకు తీరని లోటని,వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు నవీన్ కుమార్,తోట అనిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐ పిఆర్ మాజీ డైరెక్టర్ బి.రాజమౌళి,ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్ పలువురు బంధువులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళికి ఘనంగా నివాళులు అర్పించారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం ..

దేవిశెట్టి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్,వారి కుటుంబ సభ్యులు తెలిపారు.వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్,గణేష్ నగర్ లోని వారి స్వగృహంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29న పరమపదించారని,అలాగే జనవరి 17న తమ మాతృమూర్తి దేవిశెట్టి రాజమణి పరమ పదించారని తెలిపారు.ఈ విధంగా ఒకే ఏడాదిలో తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని,వారి మరణం తమకు తీరని లోటని,వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు,నవీన్ కుమార్,తోట అనిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐపిఆర్ మాజీ డైరెక్టర్ బి.రాజమౌళి,ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్,పలువురు బంధువులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళికి ఘనంగా నివాళులు అర్పించారు.

# జిల్లా స్థాయి కళా ఉత్సవ్-2025





**నారాయణపేట,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా బాలభవన్ బాలకేంద్రం ప్రాంగణంలో మంగళవారం జిల్లా స్థాయి కళాఉత్సవ్ 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మేనేజి మెంట్లకు చెందిన పాఠశాలల నుండి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 98 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు న్యాయ నిర్ణేతలనుంచి ప్రశంసలు పొందారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బాలకేంద్రం మహిపాల్ సంగ నర్సింలు,వసంత్,జ్ఞానేశ్వరి,పర్వీన్, అపర్ణ, శ్రీకాంత్,ఎడ్కేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విభాగాల వారీగా గెలుపొందిన విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు అందజేయ బడ్డాయి. కార్యక్రమ కోఆర్డినేటర్ ఏఎంఓ విద్యాసాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...నారాయణపేట జిల్లాలోని విద్యార్థులు ప్రతిభావంతులుగా ఉన్నారని, మంగళవారం పోటీల్లో మరోసారి నిరూపితమైంది.జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు రాబోయే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో పాల్గొని మరింత గౌరవాన్ని తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నామని తెలిపారు.కళలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందించడమే కాక వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని" అన్నారు.కళా ఉత్సవ్ 2025 ద్వారా నారాయణపేట జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి గొప్ప వేదిక లభించిందని విద్యార్థులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు





కాళోజీ జయంతి ఉత్సవ వేడుకలు



**మందమర్రి,సెప్టెంబర్9(సూర్యరేఖ)** తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు,ప్రజాకవి,పద్మ విభూషణ్,స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజాకవి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..తన సాహిత్య రచనల ద్వారా ప్రజలకు స్పూర్తి నింపిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు.సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి తెలుగు భాష,ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని తన కవితలు రచనల ద్వారా ప్రజల్లో స్పూర్తి నింపారని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ఊపిరిగా జీవించిన ప్రజాకవి అని ఆయన సేవలను కొనియాడారు.అలాగే మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పారిశ్యుద్ధ పనులను, పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా ఐకెపి ఎపిఎం రామ్ చందర్,కార్యాలయం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులు





**మణికొండ,సెప్టెంబర్09(సూర్యరేఖ)** ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ నేషనల్స్ పోటీలకు క్రీడాకారులు ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో రైల్వేస్ టీంకోచ్ శశీకుమార్ ఆద్వర్యంలో 19 మంది ఆటగాల్లకు శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర బాల్బడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీ.రమణ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... తమిళనాడు దుండిగల్ లో 2025 సెప్టెంబర్ 25 గురువారం మొదలుకొని 28 ఆదివారం వరకు తలపెట్టిన ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ నేషనల్స్ పోటీలకు పలుమార్లు గోల్డ్ మెడల్స్ సాధించి ఘనత వహించిన భారత దేశరైల్వేస్ టీం ప్రస్తుత తరుణంలో ఈపోటీలలో పాల్గొనడం విశేషమన్నారు.కాగా మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు నంబర్ 30లో గల ఆట ప్రాక్టీస్ చేయడానికి మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సంపూర్ణ మద్దతు తెలుపడం తత్పర్యంతం వారి ఆట ప్రాక్టీసును కేపీహెచ్.బి అధ్యక్షుడు నారాయణరావు అంపైరింగ్ చేయడం ద్వారా ఆటతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు,స్థానిక ఏంబిబిఏ అధ్యక్షుడు రామ మోహన రావు,ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్ కోశాధ్యక్షుడు హరనాథ్ రెడ్డి,రమేశ్ రామిరెడ్డి, టీ.శ్రీనివాస్ రావు,జివన్ శాస్త్రి,సీనియర్ క్రీడాకారులు అలకాపూర్ టవున్షిప్ పెద్దలు పిల్లలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో కొట్టుకుపోయిన హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటిక రోడ్డును పట్టించుకోని అధికారులు

సిపిఎం జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్

**కామారెడ్డి,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా బృందం హౌసింగ్ బోర్డ్ స్మశానవాటిక రోడ్డును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ...మునక్కా మొన్నటి వరదల్లో కామారెడ్డి హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని, కనీసం రోడ్డు వెంబడి ఒక్కరు నడిచే స్థలం కూడా లేకుండా వరదల ఉధృతికి ధ్వంసమైందన్నారు.జిల్లా అధికారులు ఏ ఒక్కరు ఇటువైపు వచ్చిన పాపన పోలేదని,కనీసం తాత్కాలిక రోడ్డును నిర్మించలేదని విమర్శించారు. ఇదే కాకుండా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా చెరువులో కుంటలు తెగిపోయి రోడ్లన్నీ ధ్వంసం అయినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లో కనీసం మొరం మట్టి వేయలేదని,రాకపోకలు లేక రైతులు గ్రామాల్లో ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.క్షేత్ర స్థాయిలో అధికారులు సందర్శించి ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రభుత్వాన్ని నివేదిక అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.ప్రధానంగా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు



తప్పుడు సమాచారం ఇస్తున్నాడన్నారు కాబట్టి ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని,లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్,కొత్త నరసింహులు, మూదం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ దీపక్ కుమార్,ను వారించిన గాన కోకిల పురస్కారం,నంది అవార్డులు





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్09(సూర్యరేఖ)**హైదరాబాద్ పాతపట్టణం ఘాన్సీబజార్ ప్రాంతంలోని లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ విద్యావేత్త,సమాజ సేవకులు రాపర్తి దీపక్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ రమణ,సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి తదితరుల చేతులమీదుగా గాన కోకిల,నంది అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దీపక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల టౌన్ హాల్ లో గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి,గానకోకిల కళానికేతన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమణ తనయుడు కార్తీక్,అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,టీవీ సూర్యం కొండలరావుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయునిగా విద్యార్థుల కలలను నెరవేర్చడమే ఆశయంగా పనిచేస్తున్నానని,గత 11 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలందించినందుకు కరస్పాండెంట్ విద్యావేత్తగా, సమాజ సేవకులుగా గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డుకు ఎంపిక చేసిన గానకోకిల కళానికేతన్ అవార్డు కమిటీ అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,కు ప్రముఖులకు గానకోకిల కళానికేతన్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇదే పాఠశాలకు చెందిన బెస్ట్ డాన్సర్ గా సి.వర్షిని,బెస్ట్ డాన్సర్ శిక్షకులుగా ఏ.మహాలక్ష్మి అవార్డులు అందుకున్నారు.

# సైబర్ నేరాలకు అప్రమత్తతే రక్షణ కవచం

ఎస్సై బాలరాజు

**రామాయంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** నేటి డిజిటల్ యుగంలో సాంకేతికతను ఆయుధంగా మలుచుకున్న సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో అమాయకులను ఉచ్చు వేస్తున్నారని రామాయంపేట ఎస్సై బాలరాజు హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ఆయన ప్రజలకు అప్రమత్తతే ప్రధాన రక్షణ కవచమని సూచించారు.ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు,స్టాక్ మార్కెట్ మోసాలు, యూపీఐ మోసాలు,లోన్ ఫ్రాడ్లు,నకిలీ వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లు వంటి మోసపూరిత పద్ధతులు ప్రస్తుతం విస్తరించి ఉన్నాయని ఆయన వివరించారు.ముఖ్యంగా యువత ఎక్కువగా ఈ ఉచ్చులో పడుతున్నారని ఆకర్షణీయమైన లాభాలు, సులభంగా డబ్బు సంపాదన వాగ్దానాలను నమ్మకూడదని సూచించారు.వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా పంపే ఏపీకే ఫైళ్లు డౌన్‌లోడ్ చేస్తే మొబైల్ ఫోన్ మొత్తం నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్లే ప్రమాదం ఉంది.సోషల్ మీడియాలో వస్తున్న పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లకు స్పందించొద్దన్నారు. మొదట ఎక్కువ లాభాలు వస్తాయని,ఆశ చూపించి డబ్బు రాబట్టుకుంటారని,తిరిగి రాబట్టడం అసాధ్యం అవుతుందని ఎస్సై ఉదాహరణలు ఇచ్చారు. ఒకవేళ మోసపోతే 'గోల్డెన్ అవర్'లోనే చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని బాలరాజు హితవు పలికారు. దానికి గాను జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయవచ్చని లేదా వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సైబర్ మోసాల నివారణకు పోలీసులు నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని, అయితే ప్రజలు స్వయంగా అప్రమత్తతతో వ్యవహరించడమే నిజమైన రక్షణ కవచమని ఎస్సై బాలరాజు స్పష్టం చేశారు.



## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు..



**రామాయంపేట,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** రామాయంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రముఖ కవి,స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు రజిని కుమారి మాట్లాడుతూ... "కాళోజి తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష పాత్ర పోషించారు.ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలు ఆయన స్ఫూర్తితో మనమంతా తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి"అని పేర్కొన్నారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం వేడినీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్ నవీన్. మండల ఆర్ఐ గౌస్ మయినుద్దీన్,రూరల్ ఆర్ఐ గోపి,సుష్మ,రోజా,చంద్రకళ సౌమ్య,మైసయ్య కార్తీక్, రవి,మండల రెవెన్యూ సిబ్బంది పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,ను సత్కరించిన ప్రభుపూజారి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన సందర్భంగా నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గంధమల్ల ఆనంద్ గౌడ్,ను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి,మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ సుధాకర్ యాదవ్,ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా నాయకులు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర ప్ర.కార్యదర్శిగా సుప్రీంకోర్టు న్యాయవాది వేముల అశోక్ అభినందనీయం..

సతీష్ బిడ్ల



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)**సుప్రీంకోర్టు న్యాయవాదిగా కొనసాగుతున్నవేముల అశోక్,ను బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నామినేట్ అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని జాతీయ అణగారిన తరగతుల న్యాయ హక్కుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి,భాజపా అనుబంధ ఎస్సీ మోర్చ తెలంగాణ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల అన్నారు.ఈ సందర్భంగా వేముల అశోక్,ను మర్యాదపూర్వకంగా కలసిన సతీష్ బిడ్ల నా ప్రియ మిత్రుడని కొనియాడుతూ అభినందనలు తెలుపుతూ మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# లైన్స్ 320 మల్టీ పుల్ ఉత్తమ కార్యదర్శిగా డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి







**రామాయంపేట సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** లయన్స్ మల్టిపుల్ 320లో ఉత్తమ కార్యదర్శిగా డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఎంపికయ్యారు.రక్త, అవయవదానాలపై గత రెండున్నర దశాబ్దాలుగా అవగాహన కల్పించడంలో విశేష కృషి చేసినందుకు ఈ గౌరవం దక్కిందన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ కొంపల్లి కె.వి.ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర లయన్స్ అవార్డుల ప్రధానోత్సవంలో ఈ సన్మానం జరిగింది.రాష్ట్రంలోని 320 ఏ.బి.సి.డి. ఈ.ఎఫ్.జి.హెచ్ జిల్లాలకు చెందిన లయన్స్ సభ్యులలో ఉత్తమ సేవలందించిన వారిని అవార్డులతో సత్కరించారు.ఈ సందర్భంగా మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ...ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు రక్త,అవయవదానాలపై సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.లయన్స్ ఇండియా ప్రతినిధి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ...సమాజంలో రక్తం, అవయవదానం అత్యంత ప్రాముఖ్యత కలిగిన సేవ అని పేర్కొన్నారు.లయన్స్ కానిస్టిట్యూషన్ ఏరియా లీడర్ లయన్ ఆర్.సునీల్ కుమార్ మాట్లాడుతూ... లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఫ్రెబ్రయిషీయో అలివేరా రూపొందించిన కార్యక్రమాలలో రక్త, అవయవదానం కూడా ప్రధాన అంశంని తెలిపారు.లయన్స్ గవర్నర్ నగేష్ పంపాటి మాట్లాడుతూ.. 320డి జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయి. రక్తదానం అవయవదానం,శరీరదానానికి పలువురు ముందుకు వచ్చారన్నారు.అనంతరం రక్త అవయవదానాల అవగాహనకు సహకరిస్తున్న పాత్రికేయులు,అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు,రెడ్‌క్రాస్,లయన్స్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ గౌరవాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతన గవర్నర్ లయన్ ఏ.అమర్నాథ్ రావు,జిల్లా మొదటి వైస్ గవర్నర్ లయన్ ఎం.విజయలక్ష్మి రెండవ వైస్ గవర్నర్ లయన్ డి.నరసింహారాజు పలు జిల్లాల గవర్నర్లు,మాజీ గవర్నర్లు,గ్యాట్ లీడర్లు,అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# సమీకృత హాస్టల్ ఆవరణలో అవరిగోడ నిర్మాణం చేపట్టాలి







**ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కొత్త భవనం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కృషి చేయాలి..**

**హాస్టళ్లను పర్యవేక్షణ చేసిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు రవి**

**రామాయంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ కేంద్రంలో ఉన్న పలు హాస్టళ్లను జిల్లా అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గుడికందుల రవి పర్యవేక్షణ చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకుని రవి మాట్లాడుతూ...సమీకృత హాస్టల్ ఆవరణలో అవరి గోడ లేకపోవడం వల్ల బయట వ్యక్తులు హాస్టల్లోకి వెళ్లి బాత్రూంలు నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. సిగరెట్ల డబ్బాలు,అంబర్ వంటి పొట్లాలు మైదానంలో పడేసి వెళుతున్నారని అన్నారు.కావున అధికారులు అవరిగోడ నిర్మించాలని ఆయన కోరారు.ఎస్సీ గర్ల్స్ హాస్టల్ సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శిథిల వ్యవస్థకు చేరిన హాస్టల్ కొత్త భవనం నిర్మించే దిశగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు.పట్టణ కేంద్రంలో ఇంటర్మీడియట్ డిగ్రీ అబ్బాయిలు హాస్టల్లో ఉందామంటే వారికి హాస్టల్ సదుపాయం లేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేద వ్యక్తం చేశారు.గురుకుల హాస్టల్ సదుపాయాలకు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని ఆయన తెలియజేశారు.కేజీబీవీ హాస్టల్లో నీటి కొరత తీర్చాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ హాస్టల్లో అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతి విద్యాధికారులు పర్యవేక్షణలో ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శేఖర్,నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ల వీరేందర్ గౌడ్,ను ఘనంగా సత్కరించిన హబ్సిగూడ బిజెపి నేత చెల్లోజు ఎల్లా చారి





**ఉప్పల్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ళ వీరేందర్ గౌడ్ ని హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి మంగళవారం నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లా చారి మాట్లాడుతూ. బిజెపి అధిష్టాన వర్గం బీసీలకు పెద్దపీట వేసిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ల వీరేందర్ గౌడ్ పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఎల్లా చారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొమ్మగోని రఘుపతి గౌడ్,జిల్లెల రవీందర్ రెడ్డి,బానోత్ రమేష్ నాయక్,జి. హరిబాబు అల్లాడి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో రోజురోజుకూ పెరిగిపోతున్న వీధికుక్కలు బెడతా..



**నిజాంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కల కారణంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే చొరవతో పనులు ప్రారంభం...



**నిజాంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మండలం తిప్పనగుళ్ల గ్రామంలోని హైదర్ చెరువు,కు కాలేశ్వరం ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లను అందించేవారు.గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కాలువ తెగిపోవడంతో చెరువులో ఉన్న నీరు రివర్స్ వెళ్ళిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయడంతో కాలేశ్వరం కాల్వ ప్రాజెక్ట్ అధికారులు స్పందించి పనులను పునరుద్ధరించారు.దీంతో గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కాల్వపనులు ప్రారంభించేలా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,కి అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీ మార్గమే..రాజ మార్గం.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం..**

**ఈ నెల13వ తేదీన "జాతీయ లోక్ అదాలత్"ను కక్షి ధారులు సద్వినియోగం చేసుకోండి..**

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**




**నారాయణపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి,ఒకవేళ ఇంతటితో కలిసి ఉంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడేఅవి సమసిపోతాయని,రాజీ మార్గమే-రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగే ష్ గౌతమ్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు.ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 13.09.2025వ తారీఖు వరకు నారాయణపేట,కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందుబాటు లో ఉంటారని తెలిపారు.మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరై నట్లయితే ఆకేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్న చిన్న దొంగ తనం కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడునే రస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశంఅని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు వ్రాత పరీక్షలు





**మందమర్రి,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో శిక్షణ పూర్తయిన మహిళా అభ్యర్థులకు వ్రాత పరీక్షలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మందమర్రి ఏరియా సింగరేణి సేవ సమితి ద్వారా టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్,మగ్గం వర్క్ లాంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ అధ్యక్షతన ఏరియా లోని సిఈఆర్ క్లబ్బులో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 344 మంది మహిళలకు మంగళ వారం వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుద్యోగ యువతకు,మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి మార్గాలను చూపుతూ వారిని ఆర్థికంగా స్వయం సమృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని అన్నారు.సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు,యువతులు,ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని అన్నారు.శిక్షణ అనంతరం స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పిఓ.శంకర్,జె అనసూయ,రీజినల్ ఆఫీసర్ ఖాది విలేజ్ ఇండ స్ట్రీస్ బోర్డ్,సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్,ఏరియా సేవా సమితి అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన..




**నిజాంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.20 గుంటల స్థలాన్ని కేటాయించామని సర్వేర్ ప్రశాంత్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్పగించడం జరిగింది. త్వరలో టెండర్లను పూర్తిచేసుకుని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ధర్మారం డాక్టర్ హరిప్రియ,సాయి కృష్ణ,సిహెచ్ఓ కొండయ్య, ఏఎన్ఎం.బాలమణి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్, కొమురయ్య,రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త సలీంని అంజయ్య యాదవ్ పరామర్శ..



**షాద్ నగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సలీం అనారోగ్యంతో షాద్ నగర్ పట్టణంలోని ఎబివి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆసుపత్రికి వెళ్ళి సలీంని పరామర్శించారు.ఎలాంటి ఇబ్బంది ఉన్న తనకి తెలియజేయాలని,ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.వారి వెంట బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా,జహంగీర్,వెంకట్రాములు,నర్సింలు తదితరులు ఉన్నారు.

## తెలుగు భాషకు వన్నె తెచ్చిన ఘనుడు కాళోజీ నారాయణరావు

**మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళోజి జయంతి వేడుకలు..**



**రంగారెడ్డి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** తెలుగు భాషకు,యాసకు వన్నె తెచ్చిన ఘనుడు కాళోజీ నారాయణరావు అని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళోజి జన్మదిన వేడుకలను కమిషనర్ శ్రీవెంకటేశం కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...తెలుగు భాషకు,యాసకు వెన్న తెచ్చారని కొనియాడారు.తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కడియాల కుంట తండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి..

**జిఎంఆర్ రాయికల్ టోల్ ప్లాజా మేనేజర్,కు వినతి పత్రం అందజేసిన గ్రామ పెద్దలు**



**షాద్ నగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని జిఎంఆర్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీంకు వినతి పత్రం అందించడం జరిగింది.గ్రామపంచాయతీలో అత్యవసరమైన కంప్యూటర్, ప్రింటర్,ను ఏర్పాటు చేయాలని,చిన్న అవసరాలు ఉన్న షాద్ నగర్ వెళ్లడం జరుగుతుందని తెలిపారు.కావున ఒక కంప్యూటర్,ప్రింటర్ ఏర్పాటు చేయాలని,దీంతో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అదేవిధంగా హైమోస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిఎంఆర్ రాయికల్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజునాయక్,తావ్సింగ్, శంకర్,రెడ్యా,సేవ్య,రవి,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంట చెరువులో గండి కొట్టి ఆక్రమణాలను తొలగించడానికి భారీ చర్యలు


**బెల్లంపల్లి తాహ సిల్దార్,ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో అక్రమ నిర్మాణాలపై ధారాపుర్త్ చర్యలు ప్రారంభం..**



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట చెరువు చుట్టుపక్కల భారీ ఆక్రమణ చెలామణీ కొనసాగుతుండటంపై శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి తాహసిల్దార్, రిజిస్ట్రార్ ఇన్స్పెక్టర్,ఇరిగేషన్ శాఖ ఇన్స్పెక్టర్ కలిసి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక సర్వే కార్యక్రమంలో రైతు-కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి.మనిరాంసింగ్,తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఎమ్.డి.చాంద్ పాషా,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,ఓ పిడిఆర్ జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్,ఐఎంకెస్ఎస్ రాష్ట్ర నాయకులు తదితర ప్రముఖులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.సర్వేలో పూర్తి ట్యాంక్ లెవెల్ మరియు బఫర్ జోన్,లను కలిపి మొత్తం14 ఎకరాల భూమి ఎర్రకుంట చెరువు విస్తారంగా ఆక్రమించబడి,అవినీతిపరమైన రియల్ ఎస్టేట్ పోల్స్ నిర్మాణాలు వెలుగులోకి వచ్చాయని తేలింది. ఇరిగేషన్ అధికారులు ప్రకటించిన విధంగా రేపటి నుండి తాత్కాలిక గండి మూసివేత పనులు,ఇసుక బస్తాలతో గండిని పూడ్చే చర్యలు ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. తాహసిల్దారు వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచిస్తూ రెండు రోజుల లోగా పూర్తి నివేదికను జిల్లా పాలన అధికారి బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌కి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చెరువు పరిరక్షణ, రైతు పర్యావరణ హిత చర్యలపైన స్పష్టమైన సంకల్పాన్ని అధికారులు ప్రకటించారు. ఈ కార్యాచరణ రైతు-కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా హక్కుల పరిరక్షణకు తోడ్పడుతూ,గ్రామస్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టబడింది. స్థానిక ప్రజల నుంచి భారీ సహకారం అందుకున్న ఈ చర్యలు గ్రామ పరిసరాల్లో పారదర్శకత న్యాయ పరిరక్షణకు మేలికపాటు చిహ్నంగా నిలవనున్నాయి.

# విద్యుత్ అమరుల పోరాట ఫలితమే ఉచిత వెలుగులు

**విద్యుత్తు అమరవీరుడు రామకృష్ణకు కొవ్వొత్తులతో నివాళులు..**



**ఉప్పల్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ అధ్యక్షతన విద్యుత్ అమర పోరాట వీరులకు కొవ్వొత్తులతో సోమవారం రాత్రి నివాళులర్పించారు. విద్యుత్ అమరవీరుడు రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. విద్యుత్తు అమరవీరుల ప్రాణ త్యాగమే పేదలకు ఉచిత విద్యుత్ వెలుగులు వచ్చాయని వక్తలు కొనియాడారు. వీరుల పోరాట స్ఫూర్తితో నేటికీ పాలకులు విద్యుత్ చార్జీలు పెంచలేదని అనేక తరగతులకు పథకాలు అందడం జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఉచిత విద్యుత్ పథకాలన్నింటికీ సబ్సిడీ బకాయిలు వెంటనే మంజూరు చేసి విడుదల చేయాలని,రజక వృత్తిదారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య,సిఐటియు ఉప్పల్ జోన్ నాయకులు జె. వెంకన్న రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు చౌడారం సుభద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్ట రవి,జిల్లా కమిటీ సభ్యులు పి.సారయ్య జ్యోతి దుర్గయ్య గోరుకంటి నరేందర్ లక్ష్మి సంగీత బుచ్చమ్మ ఆమనగంటి సదానందం ఎన్.రమేష్ ఏ.స్వామి చిట్యాల ప్రవీణ్, చిట్యాల గణేష్,ఆర్ లక్ష్మి పి. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని జాగృతం చేసిన కవి కాళోజీ నారాయణరావు

**గురుకుల పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు..**





**షాద్ నగర్,సెప్టెంబర్08 (సూర్యరేఖ)** తన రచనలతో సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు ప్రిన్సిపాల్ మాలతి,వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత,లు అని అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత ఉపాధ్యాయునీలు విద్యార్థినీలతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అన్నారు. తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని,ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవి భూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. ఈ జయంతి కార్యక్ర మంలో ఉపాధ్యాయునీలు విద్యార్థినీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.వి.నగర్ కాలనీలో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్




**ఉప్పల్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని ఎస్.వి.నగర్ కాలనీలో మంగళవారం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ,రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి కాలనీ అధ్యక్షులు రవిచారి,కాలనీవాసులు తీసుకువచ్చారు.కాలనీలో పర్యటించిన అధికారులు ఎక్కడెక్కడ కొత్త డ్రైనేజీ పనులు చేపట్టాలని పరిశీలించారు.నూతన డ్రైనేజీ పైప్లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమస్యను ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ సిరాజ్,జిహెచ్ఎంసి భిక్షపతిలతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్




**మాట ఇచ్చా ..మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలో సుమారు రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని,కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాలనీలో ఉండే ప్రజలకు సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ.వినీల్ గౌడ్ ఏ.ఈ.రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్ బీరప్పగడ్డ బాలు,బంటి గౌడ్,శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య ఓంప్రకాష్ ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతా

22వ వార్డులో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)**మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మున్సిపాలిటీలో 22 వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్,తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.పట్టణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని,వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు స్థానికులు సహకరించాలన్నారు.అదే విధంగా మున్సిపాలిటీలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం,మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా,రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య నాయకులు అగనూరు బస్వం,చెంది తిరుపతిరెడ్డి,యాదగిరి యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్,మసూద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, రాములు, శ్రీనివాస్ నల్లమోని శ్రీధర్,గోద మాధవులు,కాంగ్రెస్ నాయకులు కాలనీ ప్రముఖులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# భాషా మన రక్తం.. కోల్పోతే మనకే అంతం.!

భాషా కాపాడుకోవడం అంటే జాతీని రక్షించుకోవడం.!

కమ్మదనం గురుకుల బాలికల పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమం..




**షాద్ నగర్,సెప్టెంబర్09(సూర్యరేఖ)** అన్యాయాన్ని ఎదిరించిన ప్రతి శబ్దం ఒక విప్లవ గీతమే అంటూ కాళోజీ నారాయణరావు అన్నారని ప్రిన్సిపాల్ విద్యుల్లత అన్నారు.కాళోజీ నారాయణరావు 111వ జయంతి కార్యక్రమాన్ని కమ్మదనం గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...భాషా కాపాడుకోవడం అంటే జాతీని రక్షించుకోవడమె అంటూ నినాదం చేశారన్నారు.కాళోజీ నారాయణ రావు జన్మించి తన జీవితమంతా తెలంగాణలో గడిపారన్నారు.తన జీవితంలో అన్యాయం ఏ రూపంలో ఉన్న ఎక్కడ ఉన్నా ఎదిరించడమే ఆయన నైజం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు, విద్యార్థినీలు సిబ్బంది పాల్గొన్నారు...

## డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి..



**నిజాంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో దొంతినేని రేణుక వ్యవసాయ పొలంలో పది ఎకరాల వరి పంటకు డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నానో యూరియా వాడడం వల్ల వరి పంటకు మంచి ఫలితాలను ఇస్తుందని,రైతుకు శ్రమ తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత,మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు..



**నారాయణపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)**ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి రాజేంద్రగౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం,కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు.పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి,కలెక్టరేట్ స్టాఫ్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆటో కార్మికులకు లైసెన్స్ నేరుగా ఇవ్వాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** దరాలకు జోక్యం లేకుండా ఆటో కార్మికులకు నేరుగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేయాలని ఆటో డ్రైవర్స్ జీపీసీ జిల్లా అధ్యక్షుడు రామ్ కుమార్ కోరారు.నిర్దయాస్పదమైన కార్మికులకు ఆధార్ కార్డు ఆధారంగా లైసెన్స్ ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు.మహాలక్ష్మి స్థితిలో ఆరోగ్య ఇబ్బందుల్లో ఉన్న డ్రైవర్లను వైద్యులు ఆఫీసర్ వద్ద డాక్యుమెంట్లు వదిలిస్తూ వేటేస్తున్నారని ఆయన ఆరోపించారు.అటువంటి అనేక ఆటో కార్మికులు నగరంలో ప్రజలకు సేవలందిస్తూ ప్రాణాలను బహుమానంగా మార్చుతూ పని చేస్తున్నారు. కానీ వారి లైసెన్స్ సమస్యలు ఉండటం వలన శ్రమలు సొంతంగా సమస్యగా మారుతున్నాయి.స్థానికంగా ఆటో కార్మిక సంఘం నేతలు సామాజిక కార్యకర్తలు ఈ సమస్యపై సంబంధిత అధికారులను స్పందించమని మద్దతుగా నిలబడుతున్నారు.ఆర్డిఓ అధికారులు మాట్లాడుతూ...డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలన్నా ప్రతి అభ్యర్థి పూర్తి ఆరోగ్య పరీక్షలు, ఆధార్ కార్డు వంటి సరైన డాక్యుమెంట్లు సమర్పించిన తరువాత మాత్రమే లైసెన్స్ జారీ అవుతుందని తెలిపారు.అయినప్పటికీ,ఈ సమస్యపై ప్రామాణిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆటో కార్మికులు ప్రజాస్వామ్య కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు.ఈ చర్యలు చేపట్టకుంటే రోడ్డు ప్రమాదాలు,అనధికారిక డ్రైవింగ్ పెరిగే అవకాశముంది.అందుకే నేరుగా లైసెన్స్ జారీ చేయాలని అధికారులు, నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# నాచారం వెస్లీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,సిబ్బందికి చీరల పంపిణీ




**కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

**నాచారం,సెప్టెంబర్ 09 (సూర్యరేఖ)** వామ్ గ్లోబల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నాచారంలోని వెస్లీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను బిస్కెట్స్ తో పాటు మహిళా సిబ్బందికి చీరలను అందించారు.పుస్తకాలు పెన్నులను సింగరికొండ నరసింహ గుప్తా అందించగా టంగుటూరి రామ కృష్ణ మహిళలకు చీరలను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న వాంగ్లోబల్ సీనియర్ సిటిజన్స్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు.పాఠశాల సిబ్బంది ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా పాఠశాలకు సహకారం అందిస్తామని సీనియర్ సిటిజన్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ బండల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**హైదరాబాద్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం తెలుగుశాఖ అధ్యాపకురాలు ధనలక్ష్మి నేతృత్వంలో తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా.సుశీల్ తుకారం అంబాద్కర్ మాట్లాడుతూ... ఏ భాషలోని వారైనా వారి మాతృ భాషలో సాధికారతను సాధించాలని ప్రసంగించారు. డా.సోఫాన్ కాశీనాథ్ (కామర్స్,మేనేజ్మెంట్ ) మాట్లాడుతూ...తెలుగు భాష ఒక్కటే గాని,ఆంధ్ర భాష ఉచ్చారణ,తెలంగాణ భాష ఉచ్చారణ వేరుగా ఉంటుంది కానీ భావం ఒక్కటే అని తెలియచేశారు. డా.గణేష్ బంగాలె (కెమిస్ట్రీ విభాగాధిపతి) దేశభాషలందు తెలుగు లెస్స,నేను మహారాష్ట్రలో పుట్టి ఉద్యోగరీత్యా తెలంగాణలో నివాసం ఉంటున్న నాకు తెలుగుభాషపై మక్కువ పెరిగింది అన్నారు. భాష పలకడం,రాయటం సులభతరం అవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు తెలియజేశారు.కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో జంషీద్, రేష్మ,రమాదేవి చంద్రకళ,సునీత,శ్వేతా శ్రీదేవి,డా. సంధ్యాదాస్ కళాశాలలోని తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాహిత్య రచనల ద్వారా ప్రజలకు స్ఫూర్తినింపిన ప్రజాకవి కాళోజీ




**జిఎం కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు..**

**ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ**

**మందమర్రి,సెప్టెంబర్09(సూర్యరేఖ)**కలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవితలు, రచనల ద్వారా ప్రజలకు స్ఫూర్తి నింపిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు.మంగళవారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు ప్రజాకవి పద్మ విభూషణ్,స్వర్గీయ కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై ప్రజాకవి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ. సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి,తెలుగు భాష,ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని,తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు.కాళోజీ తెలుగు ఉర్దూ,హిందీ మరాఠీ, కన్నడ,ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడని రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట అని అన్నారు.'నా గొడవ' పేరిట సమకాలీన



సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా నిక్కచ్చిగా కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు.తెలంగాణ ప్రజల ఆర్తి,ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయని, "పుట్టుక నీది,చావు నీది,బతుకంతా దేశానిది" అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి,అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు'అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు.తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని జిఎం పిలుపునిచ్చారు.అదేవిధంగా మందమర్రి ఏరియాలో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. విజయ ప్రసాద్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్,జిఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేసిన కవి కాళోజీ నారాయణరావు..

**రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్ విద్యాసాగర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)**ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి. హెచ్విద్యాసాగర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బోధన ,బోధనేతర సిబ్బంది,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాళోజీ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.కాళోజీ నారాయణరావు బహుభాషా కోవిదుడని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ కొనియాడారు.తెలుగు భాషకు,యాసకు వెన్న తెచ్చారని కొనియాడారు.తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు. తెలంగాణ,స్వాతంత్ర ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని కోరారు.

## టీ.జి.ఎం.ఆర్ నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాలపై సీఎం దృష్టి సారించాలి..

**రాజమ్మద్**



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్09 (సూర్యరేఖ)**తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టీ.జి.ఎం.ఆర్) లో పనిచేస్తున్న సుమారు 4వేల8 వందల మంది నాన్ టీచింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు ఆలస్యం కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...సకాలంలో వేతనాలు రాకపోవడంతో కుటుంబాల నిర్వహణ కోసం చాలామంది ఉద్యోగులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న నాన్-టీచింగ్ ఉద్యోగుల ఇళ్లలో మాత్రం ఆర్థిక భారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.నాన్ టీచింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలని,ఇకపై వేతనాలు ఆలస్యం కాకుండా ప్రతి నెలా సమయానికి చెల్లింపులు జరగెల సీఎం రేవంత్ రెడ్డి చూడాలని,విద్యార్థుల సేవలో కీలక పాత్ర పోషిస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అసోసియేషన్ అభ్యర్థిస్తోందని మహమ్మద్ రాజమ్మద్ తెలిపారు.

## కాళోజి జయంతి సందర్భంగా సాయిభోజన్ అన్నదానం..




**బెల్లంపల్లి,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదాన కార్యక్రమం మంగళవారం జరిగింది. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులు,బాలింతలు,డయాలసిస్ రోగులు, అన్నార్తులకు అన్నదానం అందించారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. "తెలంగాణ మహనీయుడైన కాళోజి నారాయణరావు స్మరణార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు,సేవకులు,దాతలు పాల్గొన్నారు. అన్నదానం పొందిన వారు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు.సాయి భోజన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలనుకుంటే లేదా దాతలుగా సహకరించాలనుకునేవారు ఈ నంబర్ల ద్వారా సంప్రదించాలని 8106550532(ట్రస్ట్ మేనేజర్) 9959269975, 9949041595 ఫౌండర్)లకు సంప్రదించాలని కోరారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





**ఉప్పల్,సెప్టెంబర్ 09(సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి.మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు.అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్( సిటీ టైమ్స్) గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్.శ్రీనివాస్ రెడ్డి(ఇండియన్ క్రానికల్) కడారి శ్రీనివాస్ (జయబేరి) కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్(ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్(నేషనల్ ఎక్స్ ప్రెస్)గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం),లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్,కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్ ఎస్.మోహన్ రెడ్డి,యాట రాజు,కె.సైదులు ఎం.చిత్తారి,సురేష్ సాగర్,సింగం రాజు,పాండుగౌడ్,వెంకటాపురం రవి,ఎల్లాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గోడ పోస్టర్లు ఆవిష్కరణ..

**కామారెడ్డి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** అక్టోబర్,11,12,తేదీల్లో నిజామాబాదు జిల్లా కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర రెండవ మహా సభల గోడ పోస్టర్లలను రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు ఆవిష్కరణ చేశారు.అనంతర మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమకు పుట్టిన ఇల్లు అయినా నిజామాబాదు జిల్లా కేంద్రంలో 2025,అక్టోబర్,11,12,తేదీల్లో "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ"రాష్ట్ర రెండవ మహా సభలు నిర్వహించడం జరుగుతుంది. అక్టోబర్,11,న మద్యాహ్నం,1,గంటలకు,తిలక్ గార్డెన్ నుండి,భారీ ర్యాలీ,పాత కలెక్టర్ కార్యాలయం వరకు, మద్యాహ్నం,2,గంటలకు,పాత కలెక్టర్ కార్యాలయం గ్రౌండ్ లో "బహిరంగ సభ" ఉంటుంది,రెండవ రోజు అక్టోబర్,12,న నిజామాబాదు తిలక్ గార్డెన్"న్యూ అంబేద్కర్ భవనంలో ప్రతినిధుల మహా సభ,ఉదయం 10,గంటలకు, ప్రారంఅవుతుంది, మొదటి రోజు బహిరంగసభకు ముఖ్యఅతిథిగా గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు,ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇన్ చార్జి మంత్రి సీతక్క,నల్ల సూర్యప్రకాష్,బిఎల్ ఎఫ్,చైర్మన్,జయరాజ్,పకృతి కవి,రచయిత,ఏపూరి సోమన్న,బహుజన యుద్ధ



నౌక,జుపక సుభద్ర కవి,రచయిత వక్తలు:దండి వెంకట్,బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు యం,ఆంజనేయులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరపు యెల్లయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్,డి,సైయ్యద్,రాష్ట్ర కోషదికారి,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,మరియు సబ్బని లత,బహుజన లెఫ్ట్ మహిళ సంఘం,రాష్ట్ర అధ్యక్షురాలు,మంత్రి సుదర్శన్,రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్ల రాజు,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు,బాస్కర్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, మరియు బి,జగదీష్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు,చట్ల పొశవ్వ నిర్మల్ జిల్లా అధ్యక్షులు, కే,శ్రీ హరి,జిల్లా అధ్యక్షులు బి,నర్సిములు, జిల్లా కార్యదర్శి సిద్దిపేట జిల్లా గంగా మణి,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి రవి,కామారెడ్డి జిల్లా కార్యదర్శి, యం,ప్రభాకర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రోహిణి, మెదక్ జిల్లా అధ్యక్షురాలు యం,రాజేంద్రర్,బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు, సి,హెచ్,రాజు సిరిసిల్ల జిల్లా కార్యదర్శి,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,వడ్ల సాయికృష్ణ, బిడియస్ఎఫ్,రాష్ట్ర అధ్యక్షులు,తదితరులు హాజరై ఈ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గం విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల నమోదు సేకరణ

**మందమర్రి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** కేసీఆర్ పాలనలో..అప్పుడే మంచిగా ఉండే..మా గ్రామం నుండే పోరాటం..భారతీయ రాష్ట్ర సమితి పార్టీ చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు వార్డు ఇన్చార్జి ఎండి అబ్బాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు విస్తృతంగా తీసుకెళ్లి నేరుగా నేరుగా ప్రజల నుండి ఫిర్యాదుల నమోదు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇటీవల మందమర్రి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ లాంఛనంగా ప్రారంభించిన మా గ్రామం నుండే పోరాటం పైలెట్ కార్యక్రమాన్ని మంగళవారం మందమర్రి పట్టణం యాపల్ ప్రాంతంలోని1వార్డులో ఇంటింటికి పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి,నేరుగా ప్రజల నుండి పిర్యాదుల నమోదు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బారాసా సీనియర్ నాయకులు వార్డు ఇన్చార్జి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పైలేట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం ముందుకు వచ్చిందని తెలిపారు.గ్రామాల నుంచే మళ్లీ పోరాటం ప్రారంభించాల్సిన సమయం వచ్చిందని,ఏళ్ల తరబడి సంపాదించుకున్న అభివృద్ధి సంక్షేమం ఆత్మగౌరవం ఇవన్నీ మళ్ళీ తిరిగి పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో




పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన రైతు బంధు,రైతు బీమా,కాళేశ్వరం ప్రాజెక్టు, కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ,పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి,24 గంటల కరెంటు,కేసీఆర్ కిట్,కంటి వెలుగు,ఆసరా పెన్షన్ వంటి నాటి పథకాలను ప్రజలకు వివరించామని తెలిపారు. అలాగే 6గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వివరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చి మరచిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు.ప్రజల నుండి సమస్యలను,అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు ప్రెసిడెంట్ వి.నర్సయ్య, వార్డు వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా,మహిళా వార్డు ప్రెసిడెంట్ కుసుమ విజయ,వార్డు వైస్ ప్రెసిడెంట్ చిప్పకూర్తి సరోజన,వార్డు యూత్ ప్రెసిడెంట్ అఖిలేష్ పాండే,దామెర శేఖర్,పుప్పాల సత్యనారాయణ,సాయి,పరకాల లక్ష్మి,రామ్ టెంకి అమ్మాయక్క,ఎండి హసీనా,సమ్మక్క,ఒకటవో వార్డు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వినాయకుని మొదటి లడ్డూ ప్రదాత చైత్రికరెడ్డిని ఘనంగా సన్మానించిన సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు మాణిక్ రెడ్డి



**శంకర్ పల్లి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిలా గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్ లో జరిగిన నవరాత్రి వినాయక పూజలో భాగంగా మొదటి లడ్డూ ప్రదాత చైత్రికరెడ్డిని ఘనంగా సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించాడు. వారు మాట్లాడుతూ...ఇలాంటి సనాతన ధర్మం పండుగలను సవినియంగా జరుపుకుంటూ మన యొక్క హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఇలాంటి అనేక పూజలు చేస్తూ,అందరి దేవుళ్ళ యొక్క ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం సఫైర్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న ప్రతి ఒక్కరిపైన ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోవింద్, మహిపాల్ రెడ్డి,సురేష్, గోపాల్ రెడ్డి,రాములు,చంద్రశేఖర్ రెడ్డి,మధురెడ్డి, సుధాకర్,మౌనికరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 14 డీజేలు సీజ్,కేసులు నమోదు..

**మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి**



**నారాయణపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డీజేలను నిషేధించడం జరిగిందని పలుమార్లు మంటపాల ఆర్గనైజర్స్ తో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తెలిపిన,ఆర్డివో జారీ చేసిన ఆర్డర్ కాపీని అందరికి ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా మక్తల్ గణేష్ నిమజ్జనంలో వినియోగించిన డిజె సౌండ్ సిస్టం14 డీజేలను సీజ్ చేసి డీజే డ్రైవర్స్,ఓనర్స్,మండపాల ఆర్గనైజర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## రచనలే ఆయుధంగా ప్రజలకు చైతన్యం కలిగించిన ప్రజాకవి కాళోజీ..

**ముస్సిపల్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు..**

**మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**



**మందమర్రి,సెప్టెంబర్09(సూర్యరేఖ)**తన కలాన్ని ఆయుధంగా మలచి తన కవితలు, రచనల ద్వారా ప్రజలకు ప్రజలకు చైతన్యం కలిగించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు.తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు,ప్రజాకవి,పద్మ విభూషణ్,స్వర్గీయ కాళోజీ నారాయణరావు111వ జయంతి ఉత్సవ వేడుకను (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం)మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు పాల్గొని ప్రజాకవి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు.తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.కాళోజీకి నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి,మేనేజర్ టి.రాజేశ్వరి,రెవిన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్,టౌన్ ప్లానింగ్ అధికారి ఎం. తిరుపతమ్మ,టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లు ఏం. మనోజ్ కుమార్,బుక్య రాజ్ కుమార్,ఏ.సాయి నిఖిల్, సీనియర్ అసిస్టెంట్ ఏ.రాణి,జూనియర్ అసిస్టెంట్లు ఈ.వసంత్, ఎస్.పూర్ణచందర్,డేటా ప్రాసెసింగ్ అధికారి బి.శ్యాంబాబు,సిస్టం మేనేజర్ ఏ. శిరీష్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం.గోపికృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్సింగిలో రూ.4లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టౌన్ ప్లానింగ్ అధికారిణి

**పట్టుబడ్డ మణిహారిక అరెస్ట్..**
**ప్లాట్ ఎల్ఆర్ఎస్ కోసం రూ.10 లక్షలు డిమాండ్**



**మణికొండ,సెప్టెంబర్09(సూర్యరేఖ)** నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఓ అవినీతి అధికారిణి మణిహారిక ఏసీబీకి అడ్డంగా దొరికిపోయింది. మంచిరేవులలో ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియర్ చేసేందుకు రూ.10లక్షలు ఇవ్వాలని వినోద్ అనే వ్యక్తిని ఆమె డిమాండ్ చేశారు.ఈ క్రమంలో ఇవాళ రూ.4లక్షలు మణిహారిక తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు కొనసాగాయి.ఈ ఘటన మంగళవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే..మంచిరేవుల ప్రాంతానికి చెందిన వినోద్ అనే వ్యక్తి తన ప్లాట్ కు సంబంధించిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ క్లియరెన్స్ కోసం టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారికను సంప్రదించాడు.ఫైల్ క్లియర్ చేయడానికి ఆమె ఏకంగా రూ.10 లక్షలు లంచం డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది.లంచం ఇవ్వనిదే పని జరగదని తేలడంతో,వినోద్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.ఏసీబీ సూచనల మేరకు, అంగీకరించిన లంచంలో మొదటి విడతగా రూ.4 లక్షలను మంగళవారం మణిహారికకు కార్యాలయంలోనే ఇస్తుండగా ముందుగానే మాటు వేసిన ఏసీబీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది.టౌన్ ప్లానింగ్ అధికారిణి పట్టుబడటంతో మున్సిపల్ కార్యాలయంలోని ఇతర అధికారులు,సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో, సంబంధిత దస్త్రాలపై సోదాలు నిర్వహిస్తున్నారు. ఈమెకు సంబంధించి మరిన్ని ఆస్తులు ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నట్టు సమాచారం.

## రామాయంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



**రామాయంపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)** నిభందనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పాన్ బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళ వారం రాత్రి ఆయన రామాయంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా విలేకరుల తో మాట్లాడారు..జిల్లా వ్యాప్తంగా అక్రమంగా కొనసాగుతున్న పాన్ బ్రోకర్ల వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,సైబర్ నేరాల అదుపునకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన ఆదేశించారు.రాత్రి బీట్ల సంఖ్యను పెంచి చోరీలను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ వెంకట రాజాగౌడ్, ఎస్బీ సీఐ సందీప్ రెడ్డి,ఎస్ఐ బాల్ రాజ్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## మామిడి సాగులో అంతర పంటలతో అదనపు ఆదాయం

**వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి**



**మందమర్రి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** మామిడి సాగులో అంతర పంటల వేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని,మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అన్నారు. మండలంలోని మామిడిగట్టు గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు మామిడిలో అంతర పంటల సాగు ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో 650 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా,550 ఎకరాల మామిడి తోటలు గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తూ మామిడిగట్టు నామధ్యేయాన్ని సార్ధకం చేసుకున్న గ్రామంగా గుర్తింపు ఉందని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా మామిడిలో సరైన దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మామిడి తోటలను పూర్తిగా తీసివేయకుండా మామిడి తోటల మధ్యలో అంతర పంటలుగా కూరగాయలు పత్తి, మినుములు పప్పు ధాన్యాలు,వరి,సుగంధ ద్రవ్యాలు అల్లం,పసుపు, పూల మొక్కలు వంటి పంటలు సాగు చేయవచ్చని అన్నారు.ముఖ్యంగా పప్పు ధాన్యాలు సాగు చేయడం ద్వారా నత్రజని స్థిరీకరణ జరిగి భూమి పాటు పెరిగి మామిడి తోటలు కూడా మంచి కాపు నిస్తాయని,తద్వారా భూమి వినియోగం పెరుగుతుందని,పెట్టుబడి తగ్గించడంతోపాటు భూమికి అవసరమైన పోషకాలను ఈ పంటలు అందిస్తాయని,దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పప్పు ధాన్యాల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. పప్పు ధాన్యాల మద్దతు ధరతో పాటు పత్తికి కూడా 8000 క్వింటాలకి మద్దతు ధర ఉన్నందున,ఒక ఎకరాకి 6 నుంచి 8 క్వింటాల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని తద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు.అంతర పంటల ఎంపికలో మామిడి చెట్లతో పోటీ పడని తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్యగౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆడికే రాజు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్9(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్ సారధ్యంలో పార్టీ మరింత బలోపేతం కానుందని రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు ఆడికే రాజు అన్నారు.ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి




**రాజేంద్రనగర్,సెప్టెంబర్09 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా అధనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రారెడ్డి బుధవారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.ఎన్నికల కమిషన ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.సంబంధిత రిజిస్టర్,లను పరిశీలించి సంతకాలు చేశారుఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహశీల్దార్ వేర్ హౌస్ ఇంచార్జ్ బొమ్మ రాములు రాజేందర్ రెడ్డి,రాజకీయ పార్టీల ప్రతినిధులు అంజన్ కుమార్ గౌడ్ వై.శ్రీధర్ కోరని బాల్ రాజ్‌తయార్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల కోసం విద్యార్థుల నిరీక్షణ..

**సమయానికి బస్సులు రాక,పాఠశాలకు చేరు కోలేక పోతున్నామంటున్న విద్యార్థులు**




**నారాయణపేట,నవంబర్09(సూర్యరేఖ)** దామరగిద్ద మండలం,కానుకుర్తి గ్రామంలో బస్సులు నిలిచిపోవడంతో పాఠశాలకు సరైన సమయంలో వెళ్ల లేకపోతున్నామని విద్యార్థులు ఆందోళన చేపట్టడం వలన దాదాపు రెండు గంటలకు పాటు రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు,విద్యార్థులతల్లి దండ్రులు ఆర్.టి.సి.రీజినల్ మేనేజర్ కు సమస్యను వివరించగ తక్షణమే మేనేజర్ స్పందించి అదనపు బస్సులు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఆందోళన విరమిచడం జరిగింది.

## బెల్లంపల్లిలో లయన్స్ క్లబ్ శంభావి కంటి వైద్యశాలతో కలిసి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహణ..




**బెల్లంపల్లి,సెప్టెంబర్09(సూర్యరేఖ)** బెల్లంపల్లి లయన్స్ క్లబ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శంభావి కంటి వైద్యశాల సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహణ జరిగింది.పట్టణవాసులు, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు.ఈ శిబిరంలో మొత్తం75 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా 7మందిని శస్త్రచికిత్స కోసం కంటి దావకానకు పంపించారు.కంటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు,సూచనలు కూడా అందజేయడం జరిగింది.ప్రత్యేకంగా ఆప్టోమెట్రిస్ట్ అంజయ్య ఈ శిబిరంలో ముఖ్యపాత్ర పోషించారు. మనసున్న సేవాభావంతో ప్రజల కంటి సమస్యలు తక్షణమే గుర్తించి,వారికి అవసరమైన సూచనలు అందిస్తూ ఎంతో మంచితనంతో సేవలందించారు. ఆయన ప్రజల కష్టాన్ని గౌరవిస్తూ,ప్రేమతో ప్రతి ఒక్కరిని ఆహ్వానించి పరీక్షలు నిర్వహించారు.ఎంతో అనుభవంతో నిబద్ధతతో సేవచేయడం వల్ల ప్రజలు ఆయన సేవను ప్రశంసిస్తూ ఊరుండిపోయారు.లయన్స్ క్లబ్ బెల్లంపల్లి,కంటి విజన్ సెంటర్ సిబ్బంది కలిసి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించేందుకు సంకల్పించారు.

## ఎస్.బి.ఐ బ్యాంకు వారి సమక్షంలో వివిధ పథకాలపై అవగాహన..

**మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి**



**నారాయణపేట,సెప్టెంబర్09(సూర్యరేఖ)**మరికల్ పట్టణ ప్రజలకు అఖిల పక్ష పార్టీల నాయకులకు,పత్రికా ప్రముఖులకు బుధవారం ఉదయం10 గంటలకు మరికల్ సంత బజార్ ఎస్.బి.ఐ బ్యాంకు వారి సమక్షంలో వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి జీవన సురక్ష పథకం,జీవిత బీమా,ప్రమాద బీమా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన( పీఎంజెజెబివై),ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(పిఎంఎస్ బివై),అటల్ పెన్షన్ యోజన(ఏపీ వై)మొదలగు పథకాల గురించి యునో యాప్ గురించి,ఆర్ ఇ- కే వై సీ గురించి అలా గేసైబర్ క్రైమ్ నేరాల గురించి ఎస్.బి.ఐ బ్యాంకు మేనేజర్, పంచాయతీ కార్యదర్శి గ్రామపెద్దల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,గ్రామపంచాయతీ కార్యాలయం మరికల్ కార్యదర్శి ఓ ప్రకటన లో తెలిపారు.

# తెరపైకి నితిన్ - శ్రీను వైట్ల కాంబినేషన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న టాలీవుడ్ స్టార్ హీరో నితిన్, దర్శకుడు శ్రీన్ వైట్ల కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొన్ని రోజులుగా వీరిద్దరికి సరైన హిట్లు పడలేదన్న విషయం తెలిసిందే. 2016 నుంచి 2025 మధ్య నితిన్ నటించిన సినిమాలలో భీష్మ మాత్రమే మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవల భారీ అంచనాలతో వచ్చిన తమ్ముడు చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో నితిన్ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సమయంలోనే కెరీర్ పరంగా కీలక నిర్ణయం తీసుకోవాల్సిన టైంలో కొన్ని సంవత్సరాలుగా సరైన హిట్ లేని దర్శకుడు శ్రీను వైట్లతో జతకట్టబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కలయికలో రాబోతున్న సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని తెలుస్తోంది. శ్రీను వైట్ల విషయానికొస్తే బాద్‌షా తర్వాత ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా కూడా ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఇటీవల ఆయన రూపొందించిన విశ్వం చిత్రం కూడా పర్వాలేదనిపించినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాంబినేషన్ నిజంగానే కార్యరూపం దాల్చుతుందా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు.



# పీటర్ హెయిన్ టీంతో యాక్షన్ షెడ్యూల్.. సాయి దుర్గ తేజ్ షెడ్యూల్ ఇదే

టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు సాయి దుర్గ తేజ్. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం సంబరాల యేటి గట్టు రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. రూ.125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. ఇటీవలే కార్మికుల వేతన సమస్యపై ఇండస్ట్రీ బంద్ ప్రకటించిన నేపథ్యంలో షూటింగ్ నిలిచిపోయింది. అయితే తాజా కథనం ప్రకారం ఈ మూవీ చిత్రీకరణ మళ్లీ మిడ్ సెప్టెంబర్‌లో మొదలు కానుంది. పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ పీటర్ హెయిన్స్ పర్యవేక్షణలో యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ షెడ్యూల్ మొదలు కానుందన్న వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఖరీదైన సెట్స్‌లో విదేశీ ఫైటర్లతో సాయిధరమ్ తేజ్ యాక్షన్ పార్ట్‌ను షూట్ చేయనున్నారట. ఈ సీక్వెన్స్ తర్వాత విలన్‌గా నటిస్తున్న ఓ బాలీవుడ్ సూపర్ స్టార్ కాంబినేషన్, సాయి దుర్గతేజ్‌తో వచ్చే క్లైమాక్స్ షూట్ ఉండబోతున్నట్టు సమాచారం. ఈ రెండు యాక్షన్ ప్యాక్‌డ్ షెడ్యూల్స్‌తో షూటింగ్ మొత్తం పూర్తి కానుందట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీజీఐ, వీఎఫ్ఎక్స్ పనులు జెట్‌స్పీడ్‌లో సాగుతున్నాయి. ప్రేక్షకులకు అన్ని ఫార్మాట్లలో వినోదాన్ని అందించేలా సినిమాను రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సాయి దుర్గ తేజ్ ఇదివరకెన్నడూ కనిపించని అత్యంత పవర్ ఫుల్ రోల్‌లో కనిపించబోతుండగా.. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నాడని టాక్. ఎస్‌వైజీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. రిలీజ్ డేట్‌పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.




# తేజ సజ్జా మిరాయ్.. సెన్సార్ బోర్డ్ ఏ సర్టిఫికేట్ ఇచ్చిందంటే?

హనుమాన్ మూవీతో పాన్ ఇండియా క్రేజ్ దక్కించుకున్న హీరో తేజ సజ్జా. ప్రస్తుతం యాక్షన్-ఫాంటసీ చిత్రం 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ మూవీలో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ విలన్ రోల్‌లో కనిపించనున్నారు. తాజాగా మిరాయ్ సెన్సార్ బోర్డ్ సర్టిఫికేషన్ పూర్తి చేసుకుంది. ఈ ?సినిమాకు యూ/ఏ సర్టిఫికేషన్ వచ్చినట్లు హీరో తేజ సజ్జా ట్వీట్ చేశారు. పిల్లలతో కలిసి ఫ్యామిలీ ఈ మూవీని ఎంజాయ్ చేయండని పోస్ట్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా యాక్షన్, ఎమోషన్, భక్తి ఉండే చిత్రమని రాసుకొచ్చారు. కాగా.. ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా మెప్పించనుంది. అంతేకాకుండా శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో విడుదల చేయనున్నారు. 2డీతో పాటు 3డీ ఫార్మాట్‌లో రిలీజవుతోంది.



# రోషన్ 'ఛాంపియన్'లో మలయాళీ బ్యూటీ అనస్వర రాజన్

హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఛాంపియన్. ఈ సినిమాకు ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తుండగా.. స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అయితే ఈ చిత్రం నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. చంద్రలేఖ పాత్రలో అనస్వర నటించబోతుండగా.. కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఇందులో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,